**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.17.09.2018.**

# <u>బైకు యాక్సిడెంట్ కేసులో వ్యాన్ డ్రైవర్‌కు నాలుగు నెలలు జైలు శిక్ష</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఉంగుటూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.72/2016 సెక్షన్ 304 (ఎ) ఐ.పి.సి 134 (ఎ) (బి) రెడ్ విత్ 187 అండ్ సెక్షన్ 23 రెడ్ విత్ 182 (1) ఆఫ్ యమ్.వి యాక్ట్** కేసులో నిందితుడైన పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలుకు చెందిన ఎడవల్లి శివ(21)పై ది.17.09.2018న 11వ అడిషిల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు, గన్నవరంలో నేరం రుజువైనందున నిందితుడుకి 4 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.26.06.2016వ తేది దేవర కొండ పెద్ద ఏడుకొండలు(50), మరియు షేక్ నాగుల్ మీరా(24) ఇద్దరు కలసి హీరో పేషన్ ప్రో బైకుపై ఉంగుటూరు సెంటర్ నుండి తేలప్రోలు వైపు వెళ్ళుతుండగా మద్యహ్నం 1.30 గంట సమయంలో గారపాడు బస్టాప్ దాటుచుండగా వారికి వెనుకవైపునుండి ఎపి16టిడి1958 నెంబరు గల టాటా వ్యనును నడుపుతున్న పై నిందితుడు అతివేగంగా అజాగ్రత్తగా వ్యానును నడిపి బైకు వెనుక భాగాన గ్రుద్ది ప్రమాదానికి కారకుడైనాడు. ఈ ప్రమాదంలో దేవర కొండ పెద్ద ఏడుకొండలు(50), మరియు షేక్ నాగుల్ మీరా(24)లు ఇద్దరు మృతి చెందడం జరిగింది.

ఈ క్రమంలో దేవరకొండ జోజి మృతుని కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ ఎ.ఎస్.ఐ శ్రీ కరిముల్లా గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి కారకుడైన పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలుకు చెందిన ఎడవల్లి శివ(21)ను ది.16.07.2016న అతన్ని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ప్రాసిక్యూషన్ తరపున ఏపిపి శ్రీమతి పద్మ సమీరా గారు వాదనలు వినిపించగా, నిందితుడైన పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలుకు చెందిన ఎడవల్లి శివ(21)పై నేరం రుజువు కావడంతో 11వ అడిషిల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ ఎ.రామచంద్ర రావు గారు, ది.17.9.18న నిందితుడికి 4 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది.

---xx---